# యాక్సిడెంట్

రాధిక




నగరంలో అన్నిచోట్ల లాగానే ఎగ్జిబిషన్ గ్రౌండులోకూడా ఎనిమిగాతోంది. జనం లైట్లతో అలంకరించిన ఆ ఎత్తైననిచ్చెన చుట్టూ చేరారు. ఆ నిచ్చెనముందు చిన్నదైనా లోతుగా ఉన్న సిమెంటుబావి. ఈ రెండిటి చుట్టూ జనం ముందుకు తోసుకురాకుండా తీగలతో కంచె కట్టారు.

ఎగ్జిబిషన్ చూడవచ్చినవారిలో సగంమంది ఇది చూడటానికే చేరడంవల్ల స్టాల్స్‌దగ్గర జనం పల్చగా ఉన్నారు. ఒత్తుగా దళసరి బట్టలు వేసుకున్న మనిషి ఒకడు ఆ నిచ్చెన మెట్లెక్కుతున్నాడు. పూర్తిగా పైకెక్కిన అతడు జేబులోంచి అగ్గిపెట్టెకాబోలు తీసి బట్టలు అంటించుకున్నాడు. మరుక్షణంలో అతడు ఆకాశంలో అంతెత్తున మంటల్లో ఉన్నాడు. నిచ్చెనకు అలంకరించిన లైట్లు ఆరిపోయాయి. అందరికీ కుడి చేత్తో సలాంచేసి ముందున్న నీటిలోకి తలక్రిందులుగా దూకాడు. పెద్దచప్పుడయింది. నీళ్ళు పైకి చిమ్మాయి. అంతకుముందే నీళ్ళమీద పెట్రోలు చల్లడంవల్ల క్రిందనీళ్ళమీద మంటలు వ్యాపించాయి.

# యాక్సిడెంట్

అందరి గుండెలూ ఒకసారి ఆగి మళ్ళీకొట్టుకున్నాయి. వాలంటీర్లు వెంటనేవచ్చి చిన్నవిచ్చెన నొకదాన్ని నీళ్ళలోకి నిలువుగాదింపారు. దాన్ని ఎక్కి పైకివచ్చిన ఆ మొసలాడికి వాలంటీరొకడు చెయ్యి అందించి పైకిలాగాడు. ప్రతి సంవత్సరం ఎగ్జిబిషన్ జరిగే నలభై రోజులూ ప్రతీ సాయంత్రం ఎనిమిది గంటలకు జరిగేకార్యక్రమమే ఇది. ఇలా ఇరవై ఏళ్ళనుంచీ జరుగుతోంది!

చూచేవాళ్ళకు గగుర్పాటుకలిగించే ఈఫీట్‌లో పాల్గొన్న ఆ "అగ్గివీరుడి" పేరు మరిదయ్య!

ప్రతియేడూ ఎగ్జిబిషన్ చూడవచ్చే లక్షల మందికి మరిదయ్య పేరుకానీ, అతణ్ణిగురించికానీ తెలియకపోవచ్చు: ఆ నిచ్చెనదగ్గర రోజూ సాయంత్రం ఎనిమిదిగంటలకు ఏం జరుగుతుందో మాత్రం తెలుసు. అందుకే ఎనిమిది అవబోయేసరికి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏ మూల స్టాల్స్ చూస్తున్నాసరే జనం లైట్లతో వెలిగే అరవై అడుగుల ఆ నిచ్చెనదగ్గర చేరుతారు.

అంతెత్తునుంచి ఒళ్ళు అంటించుకుని ఒడుపుగా ముందున్న ఇరుకైన సిమెంట్ బావిలోకి దూకగానే, నీళ్ళు మండుతాయి! మళ్ళీ ఆ నీళ్ళలోంచే గట్టెక్కి మరిదయ్యనుచూసి అభినందించని వారుండరు. మరిదయ్యకది పొట్టకోసంచేసే ఉద్యోగం; జనానికది డబ్బు ఖర్చులేని ఖరీదైన వినోదం!

నిచ్చెన దగ్గరనుండి ప్రక్కనేఉన్న టెంట్‌లోకి నడిచాడు మరిదయ్య. నరసిమ్మ అతడి తడిసిన "డైవింగ్‌సూట్" విప్పుతున్నాడు. నరసిమ్మ, మరిదయ్యను రోజూ ఈ ఫీట్‌కోసం ఆయత్తం చేసే అసిస్టెంట్ అతడికి ప్రతీ సంవత్సరం, ఎగ్జిబిషన్ నలభై రోజులూ ఇదే ఉద్యోగం; అతడి జీతం ఎగ్జిబిషన్ సొసైటీవాళ్ళే ఇస్తారు.

తలా, ఒళ్ళూ తుడుచుకున్న మరిదయ్య ప్రక్కనేఉన్న ఎగ్జిబిషన్ సొసైటీ ఆఫీసువైపు నడిచాడు.

"ఏం మరిడీ, అయిందా ఫీటు? ఇంకా కాలేదేమా అని చూస్తున్నా..." నవ్వుతూ పలకరించి డబ్బున్న అలమరా తెరిచాడు క్యాషియర్ రంగనాథం.

"అయిందిసార్..." నోట్లవైపు ఆశగా చూస్తున్నాడు మరిదయ్య.

"నీ పనే బాగుందయ్యా. ఐదునిముషాలపని: పాతికరూపాయలు చేతిలో పడతాయి..." నోట్లు చేతిలోపెట్టి అతడి ఎడంచేతి బొటనవ్రేలుకి సిరా రాస్తూ అన్నాడు రంగనాథం.

మరిదయ్య తెల్లబడుతున్న వల్లమీసాల వెనుక సన్నగా నవ్వాడు.

'అందరూ అట్లాగే అనుకుంటారు. అది ఐదు నిముసాలే కన్పిస్తాయి కానీ, ప్రతి ఫీటు తన కొక గండం. తను ప్రతి పాతిక రూపాయలకీ తన బతుకుని పవకగా ఒడ్డేస్తాడు!'

డబ్బు బనియను లోపల జేబులో పెట్టుకొని వడిగా బయటకు నడిచాడు మరిదయ్య.

ప్రతీ ఏడూ ఎగ్జిబిషన్ నలభై రోజులూ, రోజుకి పాతిక సంపాదిస్తాడు తను. ఎగ్జిబిషన్ ఏ ఊళ్ళో ఉంటే తనూ ఆ ఊళ్లోనే ఉంటాడు, ఎక్కడైనా ఒకటే రేటు! ఒకసారి దూకడానికి పాతిక!

మరిదయ్యకి తను మొదటిసారి ఎలా దూకిందీ బాగా జ్ఞాపకం ఉంది.

మరిదయ్య తండ్రి ఈ ఫీట్‌లో పేరు మోసినవాడు. ఒకసారి ఒక నవాబుగారు ఎవరో ఇంగ్లీషు దొర గౌరవార్థం విందుచేసి తన తండ్రిని ఈ ఫీట్ చెయ్యమన్నాడు. అంతా సిద్ధమైంది. కానీ, సమయానికి తన తండ్రి కాలు బెణికి, వాచింది. నడవలేకపోతున్నాడు. నవాబుగారికి అప్పటికే మాట ఇవ్వడం జరిగింది. ఆ నాడు తన తండ్రి దూకకపోతే చెడ్డ పేరుతో బాటు కుటుంబానికే ముప్పు వచ్చేది. ఆ నాడు—తన తండ్రికి తెలియకుండా వెళ్ళి, తండ్రి మాట నిలబెట్టడానికి—మరిదయ్య మొదటిసారి దూకాడు. ఆ దూకడంలో ఎడం కాలూ, ఎడం చెయ్యీ కాలి బొబ్బలెక్కాయి. తను మూడు రోజులు మంచమెక్కాడు. తను ఆ నాడు చేసినది సాహసమే. కానీ, ఆ సాహసమే తనకి నాడు జీవనోపాధి కల్పించింది.

మరిదయ్య ఇప్పటివరకూ చూసిన జీవితంలో మరో ఉద్యోగం ఎరుగడు. ఈ ఉద్యోగమైనా సంవత్సరం పొడుగునా ఉండదు, ఒకే ఊళ్ళో ఉండదు. తన భార్య పోయేసమయానికి తన కొడుకు రావుడు వరంగల్ ఎగ్జిబిషన్‌లో దూకుతున్నాడు, తను బెంగుళూరులో ఉన్నాడు! ఇంట్లో ఇద్దరాడపిల్లలు తప్ప ఎవరూ దగ్గర లేరు......

గతం నెమరేసుకుంటూ ఇల్లు చేరిన మరిదయ్యకు వాకిట్లోనే ఎదురయ్యాడు మునుస్వామి.


"ఏం మునుస్వామి, బాగుండావా?" నవ్వుతూ లోపలికి దారితీశాడు మరిదయ్య. "ఆఁ" అంటూ అతడి వెనకే వెళ్లాడు మునుస్వామి.

పాత చింకి చాప పరిచాడు మరిదయ్య. ఇద్దరూ కూర్చున్నారు. మరిదయ్య రెండో కూతురు సీతి ఒక తలుపు మూసిఉండగా దాన్ని ఆనుకొని గుమ్మంలో నిలబడింది.

"......ఆళ్ళతో మాట్లాడాను. పెళ్లికొడుకు తల్లి ఇంటల్లేదు. కట్నం రెండేలూ కక్కాలంటంది, తండికి నోరులేదు... పిల్లోడు శాకులాగున్నాడు, సూశావుగా. కానీ, మనం కాలూ సెయ్యీ కూడదీసుకోవాల. రెండేలు ఏడికెల్లి తెస్తావ్?" మునుస్వామి తిన్నగా అసలు విషయానికొచ్చాడు. సీతి పెళ్ళికోసం మునుస్వామి, మరిదయ్య నియమించిన మధ్యవర్తి. మరిదయ్య మాట్లాడలేదు. మళ్ళీ మునుస్వామే అందుకున్నాడు.

"—ఒక్క ఇసయం మరిడీ! మన పిల్ల సుకంగా, సంతోసంగా ఉండాలంటే ఎక్కడో అప్పో సొప్పో సెయ్యాల. ఈ సంబంధం కాయం సెయ్యాల. లేదంటావా ఇది ఒగ్గేసి మరోగంతకు తగ్గబొంత నెతుక్కోవాల."

"నువ్వు సెప్పింది యదార్థమే. కానీ,



రెండేలు కట్నమిచ్చి. ఇంకో ఎయ్యి పెళ్లికి ఖర్చునేస్తే మూడేలయితది. ఏడికెత్తి తేవాలా అని—"

"సూడు మరిడీ. పెళ్లి నూరేళ్ల పంట: అప్పు కలకాలం ఉండదు. మన పిల్ల మంచింటికి పోవాల..."

"ఇప్పుడు నా కంత ప్పెవడిస్తాడంట? ఇల్లమ్మితే రెండేలొస్తది. ఇంకా ఎయ్యి కావాల్సొస్తది. అయినా, ఉన్నసీద అమ్మకోడం నాకిట్టం లేదు....."

"అయితే ఇడిసేయ్ మరో సంబంధం చూసుకుందాం." మునుస్వామి లేచాడు: మరిడయ్యకూడా భారంగా లేచాడు, అతణ్ణి సాగనంపడానికి.

"సామీ ! రేపొక మారిరా, ఆలోసించి సెబుతా..."

సరే నన్నట్లు తలఊపి వెళ్ళిపోయాడు మధ్యవర్తి.

ఆ రాత్రి మరిడయ్య మంచంమీద దొర్లుతూనే ఉన్నాడు. అతడి మస్కిష్కంలో ఆలోచనలు విరామం లేకుండా దూరం తరిమాయి.

"ఎలాగ? అంతడబ్బేడినుంచి తేవాలి? పోనీ, ఇల్లమ్మదామంటే ఆ వచ్చే డబ్బు సాలదాయె. ఎలాగూ అప్పు తప్పదు. అంతప్పు ఎవడైనా ఏం సూసిస్తాడు? కట్నం ఇయ్యకుంటే సంబంధం తప్పిపోద్ది. మళ్లీ ఇసుంటి సంబంధం రాదు... సీతికి ఏ పేద మొగుడో వత్తాడు......దానికి సంతోసం ఉండదు...మరెలా? ఈ సంబంధం ఇడవకూడదు. మరేం సెయ్యాలి?"

తెల్లారేసరికి మంచం దిగిన మరిడయ్య కళ్ళు జ్యోతుల్లా ఉన్నాయి. అంతత్వరగా లేచిన తండ్రిని చూసి ఆశ్చర్యపడింది సీతి, అప్పుదొరకదని తెలిసినా, తెలిసిన వాళ్ళందరినీ అడిగాడు మరిడయ్య. వట్టిచేతులతో బరువెక్కిన హృదయంతో ఇల్లుచేరిన అతడు రోజంతా ముభావంగా గడిపాడు.

ఎనిమిదిన్నరకి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌నుంచి తిన్నగా రంగనాయకులు సారాకొట్టువైపు నడిచాడు మరిడయ్య. ఏం చేస్తున్నా, ఏంచూస్తున్నా ఒకటే ఆలోచన: తెగని ఆలోచన: "సీతిపెళ్లికి డబ్బెలా?"

ఆ రోజు రెండోసారి తాగటానికి వచ్చిన మరిడయ్యనుచూసి ఆశ్చర్యపోయాడు రంగనాయకులు. మరిడయ్య అతని ఆశ్చర్యాన్ని గమనించే స్థితిలోలేడు. మూడుసీసాలు ఖాళీ అయ్యాయి.

"రావుడు పోడంతో తనకు కుడిసెయ్యి తెగినట్టయింది. ఎప్పుడూ దూకడంలో తప్పుసెయ్యని రావుడు వరంగల్ ఎగ్జిబిషన్‌లో కాలుజారి సీళ్ళ వక్క గట్టుమీద పడ్డాడు. సివరిసూపుకూడా నోచుకోలేదు తను...'

ఆలోచిస్తున్న మరిడయ్య ఒక్కసారిగా తల విదిలించాడు. కళ్ళు ఏదో తృప్తితో మెరిశాయి. ఎత్తిన నాలుగోసీసా ఖాళీగా దింపాడు.

'పొరబాటున పడ్డ రావుడిపేరిట తనకి ఎగ్జిబిసనోల్లు ఐదేలిచ్చారు. రావుడి ఎల ఐదేలా? అయినా తీసుకున్నాడు తను. ఆ ఐదేలతో పెద్ద కూతురు మంగలచ్చి పెళ్లి సేశాడు.'

'అయితే నేను పడ్తా సొసైటోల్లు ఐదే లిత్తారు, ఆల్లు అన్నేయం సెయ్యరు...... సీతి పెల్లయి మొగుడెంట ఎల్తె తను ఒంటిగాడు... ఇక ఎవడికోసం బతకాలంట? మంగ సుకంగా ఉంది. సీతిక్కూడా ఈ సంబంధం కాయమయితే తనకిక బెంగలేదు. అప్పుదొరకదు తనకి. అప్పుదొరక్కుంటే సంబంధం సేజారిపోద్ది. ఇంకెన్నిరోజులు బతకాల... బతికింది సాలు"

వెయ్యి ఏనుగుల బలంవచ్చింది మరిడయ్యకు. తూలుతూ ముందుకు నడిచాడు. ఆ తూలడంలో కూడా ఏదో చురుకుదనం: డబ్బులివ్వకుండా వెళ్ళే మరిడయ్యను రంగనాయకులు ఆపలేదు. అతడికి తెలుసు తనడబ్బులెక్కడికీ పోవని.

ఇంటికి వెళ్ళగానే తనకోసం ఎదురు చూస్తున్న మునుస్వామికి చెప్పాడు. "సంబంధం కాయం సెయ్యమని"

"మరి కట్నంపైసలు...?"

"అదంతా నే సూసుకుంటాలే. రేపు ఆల్లను రమ్మను కాయం సేసుకుందాం."

హుషారుగా బయటకు నడిచిన మునుస్వామి మర్నాడు మధ్యాహ్నం రెండుగంటలకు పెళ్ళికొడుకునీ. అతడి తల్లిదండ్రుల్నీ మరో నలుగురు పెద్దమనుషుల్నీ తీసుకువచ్చాడు.

సంబంధం ఖాయమైంది. "పై నెల్లో ముహూర్తాలున్నాయన్నారెవరో. ఏ ముహూర్తమయినా సరే" నన్నాడు ఆడపిల్ల తండ్రి.

పీతిని కాబోయేఅల్లుడితో పోల్చుకుని సంబరపడ్డాడు మరిడయ్య. అతని మనసెంతో తేలికయింది.

* * *

"మరిడీ, తాగింది సాలు, ఎల్లిక. నీకు టైమవుతాంది." సారాకొట్టు యజమాని రంగనాయకులు ప్రేమగా హెచ్చరించాడు.

"మరొక్కసీసా యియ్యవయ్యా. నాకిదే చివరి సీసా..."

"ఏందిరో రేపటిసంది తాగుడు ఇడిసిపెట్టేటట్టు మాట్టాడుతుండావ్?" నవ్వుతూ మరో సీసా అందించాడు నాయకులు.

"—తాగుడే కాదు, ఈ సెపంచాన్నే ఇడిసిపెడుతున్నా" అనుకున్నాడు మరిడయ్య.

వేపుడు మాంసం ముక్కలు నంజుకుని ఆ సీసాకూడా ఖాళీచేసిన మరిడయ్య లేచి తూలుతూవెళ్ళి రంగనాయకులు చేతిలో పది రూపాయల నోటుంచాడు. నాయకులి కది వింతగా




దాంపత్యంలో సుఖంలేని అసమర్థుడు... ఏం చేస్తాడు?... నిరాశ చెంది తన భార్యను సుఖపెట్టలేక సిగ్గుతో కుమిలిపోతూ వుంటాడు. కారణం : కొందరు బాల్యంలోనే కామవాంఛలకుగురియై మితిమీరి స్త్రీసాంగత్యం చేయడంచేత, మరికొందరు చెడుస్త్రీ సాహవాసంచేయడంచేత, ఇంకొందరు హస్తప్రయోగాలకు అలవాటుపడివీర్యాన్ని నష్టపరచుకొని. జననేంద్రియబలం సన్నగిల్లి. వక్రతలు ఏర్పడి, నపుంసకులై. దాంపత్యంలో సుఖం అనుభవించలేక దిగులుపడుతూ వుంటారు. అట్టివారి దాంపత్యంలో తిరిగి ఆనందం చిగురించడానికి పరిశుభ్ర రక్తం, వీర్యం, నరముల పటుత్వం, దేహదారుఢ్యం, ఉత్సాహం, చురుకుదనం, సమస్త అవయవములకు చక్కని బలం, ఉత్పాదనశక్తి అమిత భోగశక్తి అవసరం. ఇవన్నీ త్వరితగతిని సమకూర్చగల దివ్య ఔషధం కామరూబి లేహ్యం. స్వప్న స్ఖలనం, నరముల బలహీనత అలసట, నిరుత్సాహం శీఘ్రస్ఖలనం మొదలగునవి మాన్పి పుష్కలమైన రక్తాన్ని, వీర్యాన్ని శరీరకాంతిని, నరముల పటుత్వాన్నిచ్చి తిరిగి యౌవనులుగాచేసి అపారశక్తినివ్వగల అపూర్వ ఔషధం "కామరూబి లేహ్యం". వృద్ధులు, విద్యార్థులుకూడా వాడతగిన బలవర్ధక ఔషధం. వెల 1 మండలం రు. 10-00 పోస్టు ఖర్చులు రు. 3-00.



కాళ్ళలో ఆనెలకు : పాదములు నేలపై పెట్టి నడవలేక బాధపడుతూ, ఆనెలకు ఎన్నో మందులు వాడి నిరాశచెందిన వారు ఈ "బిహిర్లేపన తైలం వాడిన ఆనెలు తిరిగి రాకుండా శాశ్వతంగా మాన్పును. వెల పోస్టు ఖర్చులతో సహా రు. 6-25.

భరణి అండ్ కో., 7 బొమ్మలియర్ వీధి (47 బీటు) మద్రాసు-1

# యాక్సిడెంట్

కన్పించంది. తాగిన నాడే డబ్బివ్వడం మరిడయ్యకు ఆ కొట్లో అది మొదటిసారి !

"విన్నటిదీ, ఇయాల్దీ..."

"ఏందివా మరిడీ. ఎగ్సిబిసనోల్లు నీకు తొమ్మిదింటికి కదా డబ్బిచ్చేది; అప్పుడే డబ్బేడిది ?"

మరిడయ్య నవ్వుతూ రంగనాయకుల వైపు చూశాడు. ఆ నవ్వులో సంతోషం లేదు; జీవం లేదు. ఆ నవ్వులో ఏ భావముందో వెదుకబోయిన నాయకులు ఓడిపోయాడు.

నాలుగడుగులు వేసిన మరిడయ్య వెనుదిరిగి చూ తన పానశాలవైపు. తను ఇరవై ఏళ్ళ ం మొట్ట మొదటిసారి అడుగు పెట్టినపుడు అక్కడ చిన్న గుడిసె ఉండేది. అది రంగనాయకులు తండ్రి గోపయ్య చేతిలో వృద్ధి చెంది రెండు పెద్ద రేకుల షెడ్లూ. ఒక దాబాగా మారింది. గోపయ్య పోయి రెండేళ్ళయింది...

'అంతా పోవలసినోల్లే. రూ స్తంత ముందూ, ఎకా...అనుకున్నాడు మరిడయ్య నడుస్తూ.

డాకరుగా వుండండి



పోస్టు ద్వారా హోమియో. పతి నేర్చుకొని M. D. H. డిప్లొమా పొందండి. ఉచిత ప్రొస్పెక్టసుకు వ్రాయండి.

Hind Homoeopathic College
(TM Regd)
W. A. J) Sonepat (Haryana)

అతడికి దారి చూపడానికన్నట్లు కార్పొరేషన్ వీధి దీపాలు ఒక్కసారిగా వెలిగాయి.

ఇల్లు చేరిన మరిడయ్య రెండో కూతురును దగ్గరకు పిలిచి, ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు.

"మద్దేన్నం కాయంసేసిన సంబందం బాగున్నది...రేపు డబ్బొస్తాది మనకు. మనువాడి మంచిగా ఉండు"...అతడికళ్ళలో నీళ్ళు దృష్టిని మసగ్గా చేశాయి సీతికి ఎదురుచూడని మాటలు సిగ్గు తెప్పించినా తండ్రి కంటినీరు కలవరపరిచింది.

"ఏం దయ్యా, అట్టాగున్నావ్ ?" తండ్రి కళ్ళు తన ఓణీతో తుడుస్తూ అడిగింది సీతి.

"ముఖం తిప్పుకుందామనుకున్న మరిడయ్య ఓడిపోయాడు. సీతిని అక్కు చేర్చుకొని బావురుమన్నాడు. తండ్రిని చూసి. పరిస్థితి అర్థంకాక తను కూడా ఏడ్చింది సీతి. ప్రక్క గుడిసెలోనుంచి ఏడ్పులు విన్న రత్తమ్మ పరిగెత్తుకొచ్చింది. "ఏమైంది సీతమ్మా ?" అంటూ. ఆమె వెంట ఆమె పెనిమిటి రాజయ్య కూడా వచ్చాడు. ఈ రెండు కుటుంబాలూ బంధువులు కాకపోయినా అంతకంటె ఎక్కువ ఆప్యాయంగా ఉంటాయి.

"తల్లి లేని నా బిడ్డని నేనుపోతే మీరే సూసుకోవాలి. సెల్లమ్మా..." వెక్కుతూ అన్నాడు మరిడయ్య. సీతి మళ్ళీ పెద్దగా ఏడుస్తోంది.

రత్తమ్మ సీతిని దగ్గర తీసుకుంది.

"ఏమైంది మరిడయ్యా నీకు? పిల్ల దడుసుకుంటాది. సందేల ఏం మాటలివి? ఇప్పుడేం కష్టం వచ్చిందని? అంటూ ముందుకొచ్చాడు రాజయ్య.

"ఏందయ్యా, ఎప్పుడూ లేందియాల ఇలా మొదలెట్టావ్ ? అంతగా ఏమైనా వస్తే మేము లేమూ, సచ్చిపోయామా ? దాని పెల్లి నా సేతుల్తో సేత్తా, సరేనా !" రత్తమ్మ ధైర్యం చెప్పింది. సీతి పెళ్ళి గురించి మరిడయ్య ఎన్నోసార్లు తన ఆరాటాన్ని వ్యక్తపరచడం రత్తమ్మ మర్చిపోలేదు.

"ఎనిమిది గంటలకు దూకాల కదా. అప్పుడే ఏడయింది, ఇంకా ఎల్లవేం ?" రాజయ్య తన పాత వాచీ చూస్తూ అన్నాడు.

'నా సీతికి ఈ మనువే జరగాలి. ఎగ్జిబిసనోల్లు ఐదేలదాకా ఎట్టాగేనా ఇత్తారు. మూడేలతో పెల్లి జరిగితే మిగతా రెండేలూ పెట్టి ఈ ఇల్లు బాగుసేయించుకుంటా........లేచి నిలబడ్డాడు మరిడయ్య. అతడి ముఖంలో నిశ్చయం దృఢంగా కన్పిస్తోంది, కళ్ళు తుడుచుకున్నాడు. "వత్తా. టైమైతాంది" అంటూ విసురుగా బయటకు నడిచాడు యాభై ఏళ్ళ మరిడయ్య. సీతితోపాటు రత్తమ్మ, రాజయ్యకూడా అర్థంకానట్లు అతడు వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయారు.

వేగంగా నడుస్తూన్న మరిడయ్యకు, కళ్ళకు కాటుక, నుదుట బాసిగం, బుగ్గన చుక్క. వసుపు బట్టలతో సీతి, తన మొగుడి ఓర చూపులకు నవ్వుకుంటూ నిలబడినట్లు కన్పించింది. ఏదో గొణుక్కున్నాడు తనలో తను.

ఆ రోజు ఆదివారం అవడంచేత జనం విపరీతంగా వచ్చారు ఎగ్జిబిషన్‌కు. కాపు సారామైకం పూర్తిగా వదల్లేదు మరిడయ్యను. అప్పుడప్పుడు అడుగులు తడబడుతున్నాయి. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఓ మూలగాఉంది సొసైటీ ఆఫీసు. సాధ్యమైనంత వేగంగా నడిచి ఎగ్జిబిషన్ సొసైటీ ఆఫీసుకు ప్రక్కనేఉన్న తన టెంట్‌లోకి వెళ్ళాడు.

"ఏంది మరిడయ్యా, ఇంతా లెళ్ళం అయిందేం?" అడుగుతూనే బయట బిచ్చెనమీద లైట్లు వెలగడానికి స్విచ్ వేశాడు నరసిమ్మ.

మరిడయ్య మాట్లాడకుండా బట్టలు తెమ్మన్నట్లు చూశాడు నరసిమ్మవైపు. డైవింగు సూట్ తెస్తున్న నరసిమ్మకి మరిడయ్య తూలడం కోపం తెప్పించింది.

ఏంది మరిడయ్యా తాగందే దూకలేవా ఏం? ఇయాల తాగి రావొద్దని సెప్పలా. మొన్న సెయి కాలిన సంగతి మరిసిపోయావా అప్పుడే. ఒంటి చేత్తో అంతెత్తు ఎక్కి డైవింగు బోరుడు మీద నిలబడగలవా ? అక్కడిలాగే తూలితే ఇంకేమన్న ఉందా ?" ఆ కోపంలో ఆప్యాయత మరిడయ్యను కరిగించింది. తన అలవాటు తనది. మొదటి సారి తప్ప తనెప్పుడూ తాగందే దూకలేదు...

బొంతలాంటి డైవింగ్ సూట్ బొందులు బిగిస్తున్నాడు నరసిమ్మ.

"ఇక రేపటి సంది ఈడికేం పని సెప్తారో! ఉద్దోగం మాత్తరం తీసేయర్లే..." అనుకున్నాడు మరిడయ్య.

శ్రీ క్రాంతి సాహిత్య పదావళి (Regd 19/1971)

సాహిత్య పదావళి నెం. 2 లో పాల్గొని

రూ 11,000 లు గెలుపొందండి (క్లూలు 7 మాత్రమే)

ఆధారములు, నిబంధనలు, ఎంట్రీ ఫారముల కొఱకు 20 పైసల స్వంత చిరునామాకల కవరు ఈ క్రింది అడ్రసుకు పంపండి.

శ్రీ క్రాంతి సాహిత్యపదావళి పెదపూడి P.O. తెనాలి Tq. గుంటూరు Dt.

బయట వాలంటీర్లు జనం ముందుకు తోసుకు రాకుండా కంచెకు ఇవతలవైపు నిలబడి అదుపుతున్నారు. కంచె చుట్టూ ఓ వందగజాల వరకూ జనం ఇసక వేస్తే రాలనంత క్రిక్కిరిసి ఉన్నారు.

మరిడయ్య బట్టలనిండా పెట్రోలు చల్లి, మరికొంత బయట నిచ్చెన ముందున్న నీటిపై చల్లడానికి బయటకు నడిచాడు నరసిమ్మ. టెంట్‌లో నుంచి బయటకువచ్చిన మరిడయ్యకు లైట్లతో దేదీప్యమానంగా వెలుగుతున్న ఆ నిచ్చెన స్వర్గానికి తనకోసం వేసిన నిచ్చెనలా కన్పించింది! మరిడయ్యను చూసిన జనంలో ఆత్రుత హెచ్చింది.

"ఐదు నిముషాల తక్కువ ఎనిమిది" అన్నాడు అగ్గిపెట్టె చేతి కందించిన వాలంటీరు.

"సావడానికి టైమేంది?" అనుకున్నాడు మరిడయ్య. అగ్గిపెట్టె జేబులో పెట్టుకుంటూ. కానీ; చూడవచ్చిన జనం కోసమైనా టైముకి దూకాలి. ఆ సంగతి మరిడయ్యకు తెలుసు.

"తనకి సాలా కోరికలుండేవి. కోరికలకు సదువుతో పనిలేదు. పుడుతూనే మనిసి కోరికలతో పెపంచంలో పడతాడు. తనకిప్పుడొక కోరిక, సివరి కోరిక, పైనుంచి పడేటప్పుడు నీళ్లల్లోకాక సుట్టూఉన్న సిమెంటు గట్టుమీదపడి ఏబాదా లేకుండా ఎంటనే సావాలి..."

మెల్లగా ముందుకి నడిచాడు మరిడయ్య. నిచ్చెనకు అలవాటు ప్రకారం మ్రొక్కాడు. మొదటి మెట్టుమీద కాలుపెట్టి ఓసారి చుట్టూ చూశాడు. చీకటి నగరంలో పట్టపగలులా ఉంది ఎగ్జిబిషన్!

"నేనుసత్తే ఇంకెవడు దూకుతాడు. ఈ నిచ్చెన మీదికెళ్ళి? తనకు తెల్సినంతలో ఎవడూ లేడు మరి .. తన రావుడుఉంటే తన తర్వాత ఈ నిచ్చెన్ని పాలించేవోడు" నిచ్చెన మెట్లు ఎక్కుతున్నాడు మరిడయ్య.

"సావబోయే ముందు పెపంచం ఎంత అందంగా కన్పిస్తున్నాది! అదంతే. బతకాలనుకున్నోడికి నరకంలాగ, సావాలనుకున్నోడికి సొర్గంలాగ కన్పిస్తాది. తనుసావాలి. దూకుతూనే సావాలి... సొసైటోల్లు బదేలివ్వాలి... రత్తమ్మ రాజయ్య సీతి పెల్లి సేత్తారు. కానీ పెల్లిపీటల మీద సీతి తను దిక్కులేని దయిందని ఏడుస్తదేమో! అల్లుడు ఓదారుస్తాడు కాబోలు... అల్లుడు మంచోడు... మరిడయ్య కళ్లు మసకబారాయి కన్నీళ్ళతో. కానీ. వాటిని తుడుచుకునే ప్రయత్నం చెయ్యలేదు.

"రావుడుఉంటే తనకి డబ్బుకి లోటుండేది కాదు. ఆడో వెయ్యితెస్తే, సీతిపెల్లికి కొంత ఎనకెయ్య గలిగే ఓడు తను. ఆడుకూడా అర్థంతరంగానే సచ్చిపోయాడు...

సూటిగా, ఒడుపుగా మంటలనేపలా దూకేవోడు నీళ్లల్లోకి... అందరూ ఆడు నాకు తగ్గ కొడుకన్నారు... ఆ దేవుడికి కల్లుకుట్టాయి... సొర్గంలో సచ్చినవోల్లందరూ మల్లా కలుస్తారంట. అదేకానీ నిజమైతే తను మల్లీ రావుణ్ణి సూత్తాడు, ఆడి తల్లిని సూత్తాడు.. "

ఉన్నవి తొంభై మెట్లే అయినా ఎంతకీ తరగటం లేదు.

"తను ఒకప్పుడు సావంటే బయపడేవోడు. ఎక్కడ తను గటుమీద తలపగిలేటట్టు పడతాడోనని జంకేవాడు. ఇయాల తనకి సావుతో పనుంది. తను సావు సూడాలి.

రెండురోజుల క్రితం కాలిన ఎడంచేయి కొద్దిగా చిమచిమ లాడింది. బరువంతా కుడిచేతి మీద వేసి మెల్లిగా డైవింగ్ బోర్డుమీద ఎక్కి నిలబడ్డాడు.

పెద్ద గాలితెర వచ్చింది. లైట్లతో అలంకరించిన అరవై అడుగుల ఆ నిచ్చెన మెల్లగా ఊగింది. చుట్టూచూశాడు మరిడయ్య మరోసారి. నగరం దిక్కులేని పిల్లలా దీనంగా కన్పించింది అతడి కళ్ళకు.

డైవింగ్ బోర్డుమీద నిచ్చెన కాసుకుని నిలబడి కళ్ళు మూసుకున్నాడు మరిడయ్య.

"ఓ దేవుడా, నా సీతి పెల్లి జరిగి, అది తన పెనిమిటితో సుకంగా ఉండేటట్టు సూడు," భూమికి అరవై అడుగుల ఎత్తుమీద గొణుక్కున్నాడు.

కిందవున్న నీళ్ళు నిశ్చలంగా, నిర్మలంగా ఉన్నాయి. కొన్నివేల కళ్ళు అతడిపైన కేంద్రీకరించి ఉన్నాయి.

అతనిలో ఏదో ఆవేశం పొంగింది. గొంతెత్తి గట్టిగా తనేం చెయ్యబోయేదీ అందరికీ చెబుదామనుకున్నాడు. "కానీ, ఏం లాబం, ఎగ్జిబిసనోల్లు డబ్బివ్వరు. కావాలని సచ్చాడంటారు... సీతిపెల్లి జరగదు."

క్రింద వాలంటీర్లు టైం చూసుకుంటున్నారు వాచీలలో. మరిడయ్య చావును కౌగలించుకోడానికి సిద్ధమయ్యాడు. జేబులోంచి అగ్గిపెట్టె తీశాడు.

తన వెనుకేదో చీకటిగా అన్పించింది. వెనుదిరిగి చూశాడు. రెండు బల్బులు ఆరిపోయాయి.

"నేను పోయేదాకా నైనా ఎలగండి, తర్వాత ఎలాగా. ఆరిపోవాలి" అనుకుంటూ వాటిని సరిచేద్దామని నిచ్చెన వెనుకవైపుకు వెళ్ళాడు మరిడయ్య. ఒక బల్బును చేత్తో నొక్కాడు. అది మళ్ళీ వెలిగింది. రెండో బల్బు ఎడం చేతికి వెలగలేదు. ఎడంచేత్తో నిచ్చెన పట్టుకుని కుడిచేత్తో బల్బు నొక్కుదామనుకున్న మరిడయ్య కుడిచెయ్యి నిచ్చెన పట్టు వదలింది. ఎడం చేతికి పట్టు దొరకలేదు; అంతే!

పెద్ద పరుపుచుట్ట పైనుండి నేలమీద పడినట్లు చప్పుడైంది.

నిచ్చెన వదిలి నేల చేరేలోపల మరిడయ్య మెదడు స్తంభించిందో. లేక ఏమాలోచించిందో మరిడయ్యకు కూడా తెలియదు......

జనం గగ్గోలుగా ముందుకొచ్చారు.

నిచ్చెన మీద లైట్లు ఆరిపోయాయి.

మరిడయ్య చివరి కోరిక తీరలేదు. అతడు తను కోరుకున్నట్లు చావలేకపోయాడు. రాత్రంతా హాస్పిటల్‌లో స్పృహ లేకుండా బతికి మరునాడు ఉదయం కన్నుమూశాడు.

పోలీసులు అది "యాక్సిడెంట్" అన్నారు.

పత్రికల వాళ్ళు అవునన్నారు. ●

